# నిర్మల ఉత్తరాలు

శ్రీ దివాకరుణి వెంకటేశ్వర్లు

ప్రసూనకు,

చెల్లీ,

జీవితంలో నేనెంతో ఆనందాన్ని అనుభవిస్తానని ఆశపడి, తల్లీదండ్రీ, నా పాలిటి యమకింకరులయి, నా నూరేళ్ళ ముత్తైదువుతనాన్ని నీటిలో కలిపేశారు.

ధనానికాశపడి, నన్ను ఒక కటికి ముసలివానికిచ్చి వివాహంచేశారు. నీకూ తెలుసుగా!

కాపరానికొచ్చి సరిగా ఏడాదన్నా కాలేదు. ఆ మొగుడు నన్ను ''బీడుకు తోలుకునిపోయిన పశువును చూచిన పశువుల కాపరిలా'' చూచాడు! కూర్చుంటే కూర్చున్నావేం?' అని అడుగుతాడు. నిలబడితే 'నిలబడ్డావేం?' అని అడుగుతాడు. మననుపడీ ఎదన్నా తెమ్మంటే, 'నిన్ను నేను మేపలేను' అంటాడు.

''ఇద్దరు పెళ్ళాలతో యింతవరకూ కాపరం చేశానుగాని, నీవంటివాళ్లు కాదే వాళ్లు! బంగారంలాంటి ముహంమీద, పసుపురాసుకుని, నొసటన అర్ధణాబిళ్ళంత కుంకుమబొట్టు పెట్టుకుంటే, యీ రెండు కళ్ళూ చాలేవి కావు! ఈకొంపను అనవసరంగా గుల్లచేయకు, వాళ్ళలాగానే వుండు...'' అంటూ నిమిషనిమిషానికీ, ఒక్కొక్క మాటతో, నన్ను సతాయించుకు తింటూండేవాడు.

పచ్చిమంచినీళ్లేనా త్రాగేది, ప్రసూ! అవి నేను వెండిగ్లాసులో పోసుకుని త్రాగుతూంటే, ''పాలేనా. అవి?'' అని అడిగేవాడు నన్ను ఇంతకూ పరిస్థితులెలాగొచ్చాయంటే, కూటవిషాన్ని తాగుతున్నాగాని, తనకు చూపించి మరీ త్రాగమంటున్నాడు.


భారతదేశంలో అతి శ్రేష్ఠమైనది




జాబ్‌కో పౌంటింక్

అతి చవక

అగ్నిసాక్షిగా పెళ్ళిచేసుకున్న భార్య, తన సంసారాన్ని "రూయిన్" (వినాశనం) తీసుకువస్తుందా? ఎంత తల్లిమీదా, తండ్రి మీదా, అన్నా చెల్లెళ్లు మీదా, ప్రేమవున్నప్పటికీ, తన సంసారాన్ని కాదని వాళ్లకు ఎలా పెట్టగలదే? అర్ధణా, అణా దాచుకుని, తనచేతిలో డబ్బు లేనప్పుడు, యీయవస్తే, "అదిగో, ఇంకా, నీవేదో దాచావు, ఇస్తావా బుర్ర బద్దలుకొట్టనా?" అనిఅంటాడు. పోనీ, దాచినంత వరకూ తనకే యిస్తున్నాగా, ఎంత చెప్పినా నమ్మడే!

ఎవరన్నా స్నేహితురాలుగాని వస్తే 'మీకేం పనీపాటా లేదూ' అని వారిని అడుగుతాడు. 'బండిలాగే ఎద్దుకన్నా. ఎదన్నా విశ్రాంతి నెమరు వేస్కేందుకు లభిస్తుంది' గాని, నాకు అలాంటిదేమీ లేదు! పోనీ, నాకే విశ్రాంతిగా వున్నప్పుడు ఓ అరగంట వాళ్ళతో మాటాడుతాననుకో; వాళ్ళెళ్ళిపోయింతర్వాత, 'ఎందుకూ, అలాంటి రాడీవాళ్ళతో మాట్లాడే అరగంటసేపూ, ఓ భగవద్గీత గాని, భారతం గాని చదువుకుంటే, పుణ్యమన్నా వస్తుంది' అంటాడు.

పూలబాటల్లో పరుగెత్తాల్సిన యీ నా జీవితచక్రం ముండ్లపొదల్లో, 'అప్పుడే స్టేషనులోంచయిలుదేరిన గూడ్సుబండిలాగా' నడుస్తూంది!

ఇలాంటి జీవితాన్ని గడుపటంకంటె, కాస్త గరళం పుచ్చుకుంటే...

నీ

'నిర్మల'



వేప్రిన్

దెబ్బలు, కురుపులు, తామర, ఎక్జిమా, గజ్జి, సుఖవ్యాధుల వలన కలిగిన పుండ్లు, తేలుకుట్టు, మూలశంఖ, కాల్పులు మొదలైనవాటిని అద్భుతంగా నివారణ చేస్తుంది. కొత్తచర్మం త్వరగా వచ్చేటందుకు సహాయపడుతుంది. ప్రతియింటా తప్పనిసరిగా డాక్టరలా వుండితీరాల్సిన ఔషధం.

$\frac{1}{4}$ ఔ సీసా అణాలు 8. $\frac{1}{2}$ ఔ సీసా అణాలు 14.

హాలేరిన



అతిసారానికి, జిగట, రక్త విరోచనాలకి అద్భుతమైన ఔషధం.

అతిసారం, జిగట, రక్త విరోచనాలు, వాంతులు, జబ్బువల్లవచ్చిన జ్వరం వీటిని తగ్గించును. అసాధ్యమైన జబ్బులన్నీ ఈ మందుకి సాధ్యమౌతాయి.

6 మాత్రలు గల పేకట్ 4 అణాలు.



క్యాప్సినాల్

దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి.

ఎందుకంటే ఊపిరితిత్తులలో రకరకాల వ్యాధుల్ని తీసుకొస్తుంది. అలా రాకుండా 'క్యాప్సినాల్' సహాయపడుతుంది.

దగ్గులు, రొంపలు, ఇన్ఫ్లుయంజా, మొదలైన వ్యాధుల్ని నివారణచేస్తుంది.

6 మాత్రలు గల పేకట్టు 4 అణాలు.

4 ప్యాకట్లకు తక్కువ వి. పి. లో పంపబడదు.

అన్ని షాపులలోనూ దొరకును.

ది లస్టర్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెని,

చిక్‌పేట, బెంగుళూరు సిటీ.